రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## -వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల , మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):**
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలను సంబంధిత అధికారులు ప్రాధాన్యమిచ్చి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజావాణిలో ధరణి, ఆసరా పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి 70 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 19, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మా రెడ్డి, అభిషేక్ ఆగస్త్య లు సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో వారితో పాటు డిఆర్ఓ లింగ్యానాయక్‌లు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించటం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగ 65ధరఖాస్తులు,వినతులు,ఫిర్యాదులు అందినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య లు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులు,ధరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి వినతులు అందజేయటం జరుగుతుందని, ప్రజలకు వాటిని పరిశీలించి పరిష్కరించి సమాధానం ఇవ్వాల్సిన అవసరం కూడ ఉందన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, పాల్గొన్న అధికారులు

# స్పోర్ట్స్ మీట్‌కు గవర్నర్ తమిళసైని ఆహ్వానించిన ఏసీఆర్

**వికారాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**
పట్టణంలోని భృంగీ పాఠశాలలో వచ్చే నెల 6,7,8 తేదీలలో నిర్వహించే స్పోర్ట్స్ మీట్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ముఖ్యతిథిగా రావాలని కోరుతూ మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ సోమవారం రాజ్‌భవన్‌కు వెళ్ళి ఆహ్వానించారు. ముందుగా గవర్నర్ తమిళసై కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట భృంగీ విద్యాసంస్థల కార్యదర్శి ఎ.ప్రమీల, డైరెక్టర్లు సాయిచరణ్, సాయి ప్రణయ్ తదితరులు ఉన్నారు.


గవర్నర్ తమిళసైను స్పోర్ట్స్‌కు రావాలని ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్

# వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఎయిడ్స్ బారిన పడకుండా యువత లైంగికంగా సంక్రమించే వ్యాధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంత రావు తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో ఎయిడ్స్,క్షయ,కుష్ఠ వ్యాధిపై తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ,నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువతి ,యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొవిడ్ అనంతరం జిల్లాలో ఎయిడ్స్ వేగవంతంగా వ్యాప్తి చెందుతుందని యువత దీనిపట్ల పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి అసురక్షిత లైంగిక సంపర్కం వల్ల ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు.ముందు జాగ్రత్తలు పాటిస్తూ మహమ్మారి బారిన పడకుండా సురక్షితంగా యువత ఉండాలన్నారు.దీనికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు.ఎయిడ్స్ పట్ల జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అవగాహన కలిగిన యువకులు తమ తోటి మిత్రలకు ఇరుగుపోరుగు వారికి,గ్రామస్థాయిలో ఉండే యువతకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ....ఎయిడ్స్‌తో పాటు క్షయ మరియు కుష్ట వా ్యధుల పట్ల కూడా ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు.రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే క్షయ వ్యాధికి సంబంధించిన టెస్టులు చేయించుకుని వ్యాధిని నిర్ధారించుకోవాలన్నారు.దగ్గుతో పాటు తేమడ,రక్తం పడటం,ఆకలి మందిగించడం,బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తేమడ పరీక్ష లేదా ఎక్స్‌రేల ద్వారా వ్యాధి నిర్ధారించుకొని 6 నెలల పాటు చికిత్స పొందినట్లయితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు.నిర్లక్ష్యం వహిస్తే వ్యాధి ఇతరులకు సోకే ప్రమాదం ఉందని తెలియజేశారు.జిల్లాలో ప్రస్తుతం 1200మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందజేయడం జరుగుతుందన్నారు.క్షయ వ్యాధి మాదిరిగానే కుష్ఠ వ్యాధి కూడా గతంలో చాలా తీవ్రంగా ఉండేదని, ప్రస్తుతం ఈ వ్యాధిని అదుపు చేయడం జరిగిందన్నారు.ఈ వ్యాధి కూడా ఒకరి నుండి ఇంకొకరికి సోకుతుందని,వ్యాధి పట్ల ప్రపంచంగా ఉండి స్పర్శలేని మచ్చలు ఏమైనా ఉన్నట్లయితే ,వెంటనే డాక్టర్‌ను సంప్రదించి ఆరు నెలల నుండి సంవత్సరం పాటు చికిత్స పొందినట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ 90 కేసులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.ఎయిడ్స్,క్షయ,కుష్ఠ వ్యాధులు ఉన్నావారు.సిగ్గుపడకుండా స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులను సంప్రదించి మెరుగైన చికిత్సలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ ఈసయ్య,ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రిసోర్స్ పర్సన్ నరసింహ స్వామి,ఎస్ఏపి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్,తక్షశిల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివ కుమార్,ఐసిటిసి కంట్రోలర్ రత్నాకర్,జిల్లా భూగర్భ జల శాఖ అధికారి దీపారెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ లేబర్ శాఖ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.






# 4వ రోజుకు చేరుకున్న మిషన్ భగీరథ కార్మికుల సమ్మె

-మద్దతు తెలిపిన వివిధ రాజకీయ, సంఘాల నాయకులు
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన నాయకులు

**షాద్‌నగర్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) :**
మిషన్ భగీరథ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి వివిధ రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, కార్మిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి పట్టణంలోని ముఖ్యకూడలీలో ర్యాలీ నిర్వహించి మిషన్ భగీరథ కార్మికులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన 10 డిమాండ్లను పరిష్కారించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. గ్రామాలలో ప్రజలు తాగునీరు లేక లబోదిబోమంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మెగా కంపెనీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా మిషన్ భగీరథ నిలిచిందని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం దిగివచ్చిన వెంటనే మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని, లేనిచో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ షాద్‌నగర్ అధ్యక్షుడు బాలరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబ, శ్రీనునాయక్, పవన్‌చౌహాన్, మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్, కె.రాజు, వినోద్, కార్మికులు ఆంజనేయులు, శ్రీనివాస్, వివేక్ సురేష్, గణేష్, ధనరాజ్, శ్రీలత, జ్యోతి మాధవి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మిషన్ భగీరథ కార్మికులు, నాయకులు

# పథకాలు రైతులకు చేరువయ్యేలా పని చేస్తాం

**మేడ్చల్, డిసెంబర్ 19. ప్రభాతవార్త ః**
రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను మరింత చేరువయ్యేలా పని చేస్తానని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్ అన్నాడు. సోమవారం కండ్లకోయలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో సభ్యులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన మార్కెట్ కమిటి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్న క్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నాడు. ఆ పథకాలను రైతులకు మరింత చేరువయ్యేలా తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపాడు. ఉద్యమ నేతగా తనను గుర్తించి సీఎం కేసీఆర్ అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పదవికే వన్నె తెచ్చే విదంగా పాటుపడుతానని అన్నాడు. తెలంగాణ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీకి మరింత ఆదరణ పెరిగేలా పాటుపడుతానన్నాడు. ఉద్యమ నేతగా ఉన్న తనకు ఈ పధవిని బీఆర్ఎస్‌లో మొదటి నియామకం కల్పించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేసీఆర్, నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధూకర్‌రెడ్డి, మేడ్చల్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నందారెడ్డి, శామీర్‌పేట ఎంపిపిలు రజిత రాజమల్లారెడ్డి, ఎల్లుబాయి, జడ్పిటీసీ శేలజ, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పూడూర్ సర్పంచ్ బాబు యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, దర్శన్, రవీందర్‌గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న భాస్కర్ యాదవ్

# బీద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**షాద్‌నగర్, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) :**
నిరుపేద ప్రజల పక్షాన నిలబడి వారిని కంటికి రెప్పలా కాపాడే ప్రభుత్వం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీద ప్రజల అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండల పరిధిలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సీఎం సహాయ నిధి పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మెరుగైన వైద్యం పొందేందుకు ఈ సీఎం సహాయ నిధి అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. మన నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చూస్తున్నామని ఆయన తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎర్రుల రాములమ్మకు రూ.1 లక్ష 50వేలు, ఉడిత్యాల పాండయ్యకు రూ.1లక్ష25వేలు, కర్నెకోట ప్రియాంకకు రూ.45వేలు, పరిగి అంజమ్మకు రూ.16వేలు, కొత్తపేట గ్రామానికి చెందిన పసుల భిక్షపతికి రూ.1లక్ష, పాటిగడ్డ గ్రామానికి చెందిన శ్యామల ఆగస్తీన్‌రెడ్డికి రూ.60వేలు, కంకరాల తండాకు చెందిన వి.శంకర్‌కు రూ.20వేలు, తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన ఉడిత్యావత్ రాజుకు రూ.16వేలు, తాడూరి శంకరమ్మకు రూ.13వేలు, అల్వాల గ్రామానికి చెందిన మెతుకుపల్లి కృష్ణయ్య రూ.24వేలు, చింతకుంటపల్లి గ్రామానికి చెందిన దీపికకు రూ.30వేల చెక్కులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, తదితర గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే
సీఎం సహాయ నిధి పొందిన లబ్ధిదారులు

# ఫార్మా భూనిర్వాసితులు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి : ఆర్డీవో వెంకటాచారి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటాచారి

**యాచారం, డిసెంబర్ 19 ప్రభాతవార్త**
ఫార్మాసిటీ భూనిర్వాసితులు ఇళ్ల స్థలాల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో వెంకటాచారి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఫార్మా భూనిర్వాసితులకు ఎకరాకు 120 గజాల చొప్పున పట్టాలు అందిం చనున్నట్లు తెలిపారు. ఫార్మా భూసేకరణలో 1966 ఎకరాలకు గాను 7645 రైతులకు పరిహారం చెల్లించినటుల తెలిపారు. 2694 మంది రైతులు ఇళ్ల స్థలాలకు అర్హత ఉండి లబ్ది పొందనున్నట్లు తెలిపారు. లబ్దిదారులు మూడు పాస్‌ఫోటోలు, ఆధార్ కార్డుతో డిసెంబర్ 24లోపు తహసీల్దార్ కార్యాల యంలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనవరి రెండో వారంలోపు ఇళ్ల స్థలా ల పంపిణీ ఉంటుందని లబ్దిదారులు తప్పనిసరిగా ధరఖాస్తు చేసుకోవాలన్నా రు. విఆర్ఎలు సంబంధిత సమాచారం కోసం వస్తే వారికి సహకరించాలని సూచించారు. కోర్టు కేసులో ఉన్న రైతులకు వారికి పరిహారం కోసం కోర్టులో డబ్బు జమ చేస్తున్నట్లు తెలిపారు. మీర్‌ఖాన్‌పేట నుండి యాచారం, నందివ నపర్తి నుండి మేడిపల్లి వరకు రోడ్డు విస్తరణకు భూసేకరణ పూర్తి కావస్తుందని తెలిపారు. రైతులకు ఎకరాకు రూ. 24 లక్షలు చొప్పున పరిహారం అందించను న్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ అన్ని హంగులతో అన్ని విధాలుగా యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలి పారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సుచరిత, డిటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఇమ్యూనైజేషన్, కంటి వెలుగు కార్యక్రమాలపై సమీక్ష

**మొయినాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని భాస్కర మెడికల్ కళశాల లెక్చర్ హాల్‌లో జేఈ ఇమ్యూనైజేషన్ మరియు ఇతర రెగులర్ ఇమ్యూనైజేషన్, కంటి వెలుగు మిగతా కార్యాక్రమాలు అన్నిటి పై సోమవారం డా. దామోదర్ జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా వ్యాధినిరొధక టీకాల అధికారి డి.ఎల్.వో డా. స్వర్ణ కుమారి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 27వ తేది నుండి, పక్షం రోజులు విస్తృత స్థాయిలో 9 నెలల నుండి 15 సంవత్సరాల వరకు మొదడు వాపు, వ్యాధి నిరోధక టీకాలు అంగన్వాడీ, మరియు పాఠ శాలలల్లో ప్రతి గ్రామంలో వేయడం జరుగుతుంది, అని తెలియజేశారు, ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు, ఈ కార్యాక్రమంలో డా. వాణిమెడికల్ ఆఫీసర్, సిఎచ్‌వో.లు నర్సిర్ రావు, గోపాల్ రెడ్డి, డివిజన్ లోని అన్ని పిఎచ్‌సి మెడికల్ ఆఫీసర్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

## -అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ

**పెద్దేముల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
పల్లె ప్రకృతి వనాల నిర్వహణను పకడ్బందిగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి, మంబాపూర్ గ్రామాలలోని వన నర్సరీలను, కంపోస్ట్‌షేడ్, పల్లె ప్రకృతి వనాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎవిన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రొడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటాలని సూచించారు. వన నర్సరీల బ్యాగ్ ఫిల్లింగ్ అయిన వెంటనే అందులో విత్తనాలను నాటాలని అన్నారు. కంపోస్ట్‌షేడ్‌లను వీలైనంతా త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. వర్క్ సైడ్ దగ్గర తప్పకుండా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగాణానికిభూకేటాయింపు ఎందుకు జరగలేదని యంపిడిఓ లక్ష్మప్ప, స్థానిక సర్పంచ్ రుక్కిబాయిని వివరణ కోరగా, అందుకు వారు భూమి వివాదంలో ఉన్నందు నజరుపలేకపోయామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంపిఓ సుష్మ, ఏపిఓ లక్ష్మి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జమీల్, నరేష్, సంజయ్, పరమేశ్వర్, ఉపాధిహామి ఈసి క్రిష్ణ, టిఏలు ప్రవీన్,విజయ్ పాల్గొన్నారు.


పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

# కీసర గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

-చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలి
-కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కీసర బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 19, ప్రభాతవార్త**
కీసర గ్రామపంచాయతీకి సంబంధించి 2019-2020 సంవత్సరంలో నిధులు ఇష్టానుసారంగ ఖర్చు చేసి గ్రామపంచాయతీ నిధులు (ప్రజాధనాన్ని) సంబంధితులు దుర్వినియోగం చేశారని, సమగ్ర విచారణ జరిపి తగు చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజవాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కీసర గ్రామ బిజెపి అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి,పలువురు నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కీసర గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంపై ఆయన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ స్పందించి డిపిఓను పరిశీలించి విచారణ చర్యలు చేపట్టటానికి సూచించారని అన్నారు. ఇష్టానుసారంగ బిల్లులు పెట్టి, లక్షల రూపాయలు ఎలాంటి జిఎస్‌టి అంటూ లేకుండ వివిధ ఎంటర్ ప్రైజెస్ పేర్లతో నిధులు ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. టెండర్లు అంటూ కూడ పిలవకుండ కచ్చా బిల్లుల ద్వారా నిధులు ఖర్చు చేశారన్నారు. విద్యుత్ లైట్లకు సంబంధించి, విద్యుత్ సామాగ్రి, బ్లీచింగ్ ఫౌడర్ కొనుగోలు విషయంలోనూ నిబంధనలు పాటించకుండ నిధులు ఖర్చు చేశారని అన్నారు. మణికంఠ ఎంటర్ ప్రైజెస్ వారికి బిల్ నెంబరు 014లో మొత్తం రూ.1,06,396రూపాయలు అవుతుంది. అయితే దీనికి సంబంధించి 5,26,183రూపాయలు బిల్లుతో చెల్లించారని, దీనికి కారణం కూడికల తప్పిదం వల్ల 4,19,787 రూపాయలు ప్రజా ధనాన్ని అదనంగ చెల్లించి దుర్వినియోగం చేశారని, దీనికి సర్పంచు, సెక్రటరీల నిర్లక్ష్యం వల్ల జరిగిందన్నారు. 2019-2020సంవత్సరంలోనూ సాయిరామ్ ఎంటర్ ప్రైజెస్ వారికి ఎలాంటి నిబంధనలు పాటించకుండ వివిధ కచ్చా బిల్లులల ద్వారా సుమారు రూ.34,84,311 చెల్లించినట్లు ఈ విషయంపై పలు సార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకుండ జాప్యం చేస్తున్నారని, నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరంగ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్లను, జిల్లా కలెక్టర్‌ను కోరటం జరుగుతుందని కీసర గ్రామ బిజెపి అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిని పదవుల నుంచి తొలగించాలని ఆయన బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి సమాచార హక్కు చట్టం కింద వివరాలు పొంది వాటితోనే ఈ విషయంపై ఫిర్యాదు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతో పాటు బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


కీసర గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు విచారణ జరిపి సంబంధితులపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన కీసర బిజెపి అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి,పలువురు నాయకులు ఎన్.రవీందర్‌గౌడ్, తదితరులు

# రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తప్పవు

## -ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:**
అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ హెచ్చరించారు. ఎస్ఐ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..విశ్వసనీయ సమాచారం మేరకు పెద్దేముల్ మండల కేంద్రంలో హర్షద్ అనే వ్యక్తి ఇంటి ఆవరణలో అక్రమ రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచుకున్నాడు.ఇట్టి సమాచారం అందుకున్న పోలీసులు అతని వద్ద నుంచి 12 క్వింటాళ్ళు బియ్యాన్ని స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

## ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకోవాలి



అంతర్గత మురుగు కాలువ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ యాదమ్మ

**జిల్లేడు చౌదరిగూడ, డిసెంబర్ 19,(ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాదమ్మ అన్నారు. సోమవారం జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాలువ పనులకు ఆమె భూమి పూజ చేశారు. మండల పరిషత్ నిధుల నుంచి నాలుగు లక్షల 50వేల రూపాయలు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసుకుని గ్రామాలను సుందరంగా మార్చుకోవాలని అన్నారు. గ్రామ ప్రజలందరు ఐక్యంగ ఉంటే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్‌బాబు, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ అమ్రమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివెంద్రంపల్లి రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, అంజనేయులు, ఎజాజ్‌అలీ, మల్లేష్, చందు, వేణు, రాంరెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

**ఆమనగల్లు, డిసెంబర్19, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతీ పరిధిలోని వాగుపై నూతనంగా వంతెన నిర్మాణం జరిపేందుకు నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ సోన శ్రీనునాయక్, ఎంపిటిసి సరిత పంతునాయక్‌లు తెలిపారు. పిడిడబ్ల్యూడి ద్వారా రూ. 1.10 కోట్లు నిధులు మంజూరయ్యాయని, కేటాయించిన నిధులతో రాంనుంతల పెద్దతండా, రాంనుంతల చిన్నతండా గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణం జరగనున్నది. అంతేకాకుండా వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ఈనిధులు వ్యయం చేయనున్నారు. వంతెనకు నిధులు మంజూరు కావడంతో సర్పంచ్ సోనశ్రీనునాయక్, ఎంపిటిసి సరితపంతునాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజం జయంతి



విద్యార్థులకు భహుమతులు అందజేస్తున్న ఎస్ఎంసి చైర్మన్ బాల్‌రాజు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 19, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతి కార్యక్రమాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ బాల్‌రాజు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నిధులు మంజూరు పట్ల హర్షం

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగ గ్రామ పంచాయితీ భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం నిధులు మంజురు చేయడం పట్ల సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మీదిగడ్డ బాబురావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వం చేసిన మేలు మరిచిపోరని ఆయన అన్నారు.

## నేడు టీఎల్ఎం మేళ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం టీఎల్ఎం (పాఠశాల సముదాయ స్థాయి బోధన అభ్యసన సామాగ్రి మేళ) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కిష్టారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరిగూడ క్లస్టర్‌లో గల ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## జలమే...జీవనాధారం

### -బోరు మోటారును బిగించిన సర్పంచ్



ఎనిమిదవ వార్డులో బోరు మోటార్‌ను బిగిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ డిసెంబర్ 19,ప్రభాతవార్త :** మానవ జీవకోటికి జలమే జీవనాధారమని ప్రతి ఒక్కరూ నీటి పొదుపును పాటించాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలోని 8వ. వార్డులో కొత్త బోరు మోటార్‌ను బిగించారు. నీటి వృధ్ధాను అరికట్టడమే కాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింహోటి శివాగౌడ్, గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ చౌదర్‌పల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**తలకొండపల్లి డిసెంబర్19, ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ చౌదర్‌పల్లి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం సాయంత్రం చౌదర్‌పల్లిలో షెడ్యూల్డ్ కాస్ట్‌లో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పిఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్ గ్రామ గ్రామన కమిటీ నిర్మాణ ప్రక్రియ కొనసాగుతున్నది మండల అధ్యక్షుడు కిరణ్ పూలె, గ్రామ పెద్దలు శేఖర్ మాదిగ, కాలే అనిల్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తుడుం కృష్ణ, అధికార ప్రతినిధిగా కాలే శ్రీశైలం, కార్యదర్శులు తుడుం మల్లేష్, కాలే కార్తీక్, కోశాధికారి కాలే జగన్ ,ప్రచార కార్యదర్శి తుడుం యాదగిరి మాదిగ ,ధనుజయా ,కార్యవర్గ సభ్యులు తుడుం బాలకృష్ణ, కాలే అఖిలేష్, గౌరవం సలహాదారు శ్రీశైలం, ఎఎస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుడుం మల్లేష్, ఉప అధ్యక్షుడిగా ప్రవీణ్‌ల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ యక్షుడు నారాయణ్, మండల నాయకులు కిరణ్ ,శ్రీశైలం మాదిగ, తదితరులు ఉన్నారు.



ఎమ్మార్పిఎస్ నూతన కమిటీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# శామీర్‌పేట రేషన్‌షాపు తనిఖీ

### -జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి

**శామీర్‌పేట, డిసెంబరు 19, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలోని రేషన్‌షాపును మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి విచ్చేసి తనిఖీ చేశారు. సోమవారం సాయంత్రం శామీర్‌పేటలోని రేషన్‌షాపును ఆయన సందర్శించారు. రేషన్ పంపిణీని పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకుంటున్న వారిని ఎలా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. బియ్యంను పంపిణీ చేయటానికి వినియోగిస్తున్న ఈ-పాస్ మిషన్‌ను ఆయన పరిశీలించారు. రేషన్‌షాపు రికార్డులను, స్టాకును పరిశీలించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డితో పాటు డిఎస్ఓ తనుజ, డిటి ఎన్‌ఫోర్స్‌మెంట్ కూడ పాల్గొన్నారు.



శామీర్‌పేట రేషన్‌షాపును తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఎస్ఓ, పలువురు అధికారులు

# మంత్రి మల్లారెడ్డిపై జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల అసంతృప్తిల వెల్లువ

**-ఏకపక్షంగా మంత్రి వెళుతున్నారని ఆందోళన**

**-సమస్యను తెచ్చిన..మేడ్చల్ ఎఎంసి చైర్మన్ పదవి నియామకం**

**-అన్ని పదవులు మేడ్చల్ నియోజకవర్గానికేనా..?**

**-మా క్యాడర్ ఏమి కావాలే..? నిరసనల గళం విప్పిన ఎమ్మెల్యేల వైనం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 19, ప్రభాతవార్త**

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డిపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన మిగతా ఎమ్మెల్యేలు ఆ మంత్రి తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లాకు చెందిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేక్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఎకె గాంధీలు, మైనంపల్లి నివాసంలో సమావేశమై జిల్లాకు చెందిన మంత్రి మల్లారెడ్డి ఏకపక్ష నిర్ణయాలపై వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భాస్కర్‌యాదవ్ (మేడ్చల్) నియామకం పట్ల వారు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన అన్ని నియోజకవర్గాల వారికి పదవుల నియామకంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకోవటం జరుగుతుందన్నారు. అయితే అన్ని పదవులు మేడ్చల్ నియోజకవర్గానికేనా తమ క్యాడర్ ఏమి కావాలంటూ వారు ఆందోళనలు వ్యక్తం చేయటం జరిగింది. అయితే మేడ్చల్ నియోజకవర్గానికి మంత్రి పదవి, అదే విధంగ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా దర్గా దయాకర్‌రెడ్డిని ఇటీవల నియమితులు కావటం, మళ్లీ మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్‌కు మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వటం ఎంత వరకు సబబు అని పలువురు ఎమ్మెల్యేలు తమ ఆందోళనను నిరసన గళాన్ని వ్యక్తం పర్చటం జరిగింది. అయితే రాత్రికి, రాత్రి జిఓలు వెలువడటం, సోమవారం హుటాహుటిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్‌గా భాస్కర్‌యాదవ్ ప్రమాణం, కార్యాలయంలో పదవీ భాధ్యతలు చేపట్టటం విడ్డురంగ ఉందని వారు పేర్కొన్నారు. పదవులు దక్కిన వారికే మళ్లీ మళ్లీ దక్కటం పట్ల బిఆర్ఎస్ క్యాడర్ కూడ ఆందోళనకు గురవుతుందని, ఎన్నో ఆశలతో నామినేటెడ్ పదవుల విషయంపై పలువురు నాయకులు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. జిల్లాకు చెందిన అందరి ఎమ్మెల్యేలతో చర్చించకుండ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవటం మంత్రికి సరికాదని జిల్లాలో ఉన్న నియోజకవర్గాలన్నింటికి సమప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మంత్రి మల్లారెడ్డి తీరుపై సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకవెళతామని ఆ అసంతృప్తి ఎమ్మెల్యేలు పేర్కోటం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తరువాత జిల్లాకు చెందిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అంత నిరసన గళం విప్పటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బెల్ట్ షాపులు ..నో కంట్రోల్..!

**-నగర బస్తీలు,శివారు కాలనీల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు**

**-తెల్లవార్లు వరకు అధిక ధరలతో మద్యం అమ్మకాలు**

**-నిత్యం నిషాలో మందుబాబులు**

**-చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**హైదరాబాద్, డిసెంబరు 19,ప్రభాతవార్త:** మద్యం దుకాణాలు ,బార్ అండ్‌రెస్టారెంట్‌లు నిర్ణీత వ్యవధిలో మూత పడినా ..ఏటిఎం పద్దతిలో మద్యపాన ప్రియులకు అందుబాటులో మద్యం లభ్యమవుతుంది. పగలు,రాత్రి తేడా లేకుండా మందుబాబులు నిత్యం నిషాలో తూగుతున్నారు. ఎక్కడపడితే అక్కడ అందుబాటులో బెల్ట్‌షాపులు వెలుస్తుండటంతో విక్రయాల జోరు హోరందుకుంది. మామూళ్లకు అలవాటు పడిన అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. గ్రేటర్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో అక్రమవ్యాపారం జోరుగా సాగుతుంది. ఎక్కడచూసినా ఏకాలనీకి వెళ్ళినా బ్లాక్ అడ్డాలే దర్శనమిస్తున్నాయి. ఈఅడ్డాలు మినీ బార్లను తలపింపజేస్తున్నాయి. అర్ధరాత్రి వరకు విక్రయాలు ..తెల్లవారే వరకు మందుబాబుల వీరంగాలు కొనసాగుతున్నాయని ఆయా కాలనీల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క స్థానికంగా ఉన్న ఆయా వైన్స్‌ల పరిధిలో విక్రయిస్తున్న బ్లాక్ అడ్డాల విక్రయదారులు మద్యం అడ్డాల కోసం పోటీపడం విశేషం. మద్యం అక్రమ విక్రయాలు బాహాటంగానే జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూస్తున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కిరాణం దుకాణాలు, మిల్క్‌బూత్‌లు మద్యం అడ్డాలకు కేంద్రబిందువులుగా మారాయి. ఈ కేంద్రాల లోపల మద్యం ప్రియులకు అనుకూలంగా అన్ని సౌకర్యాలు (తినుబండారాలు) కల్పిండంతో దినదినం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం బ్లాక్అడ్డాలను గమనిస్తే అది ఓ మినీ బార్‌లనే తలపింపజేస్తున్నాయి. ఈవిక్రయాలు ఉదయం మొదలుకొని వేకువజాము వరకు నిరవధికంగా కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వార్షిక ఆదాయానికి భారీగా గండి పడుతుంది.

ప్రధానంగా నిరుపేదలు ఉండే కాలనీల్లోనే ఈఅక్రమ బ్లాక్ అడ్డాలు అధికసంఖ్యలో వెలుస్తున్నాయి. సాయంత్రం అయ్యిందంటే మందుబాబులు పీకలదాక మద్యం సేవించి రోడ్లపై, గల్లీల్లో తూలుతూ వీరంగం సృష్టిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీల్లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుని రాత్రి పూట ఇంటికి తిరిగి వచ్చే యువతులు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బస్తీవాసులు వాపోతున్నారు. అధికారుల వెంటనే స్పందించి బెల్ట్‌షాపులై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈమధ్యకాలంలో ఎల్‌బినగర్ ప్రాంతంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో ఇదివరకు ఉన్నబెల్ట్‌షాపుకు దగ్గరలో మరో బెల్ట్‌షాపును ఏర్పాటు చేయడంతో ఇద్దరి మద్య గొడవ జరిగింది. దీనికి పోలీసులే వచ్చి ఇద్దరికి సర్దిచెప్పి ఒకరుఅమ్మే బ్రాండ్ మరొకరు అమ్మకూడదని చెప్పిమరీ సెటిల్‌చేసి వెళ్ళినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులే దగ్గరుండి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుండటంతో ఎవరికి ఫిర్యాదు చేయాలని వాపోతున్నారు. కేవలం ఎన్‌టిఆర్ నగర్ మాత్రమే కాకుండా నగరంలో ఉన్న పలు బస్తీల్లో ఇలాంటి దందే కొనసాగుతుంది.

**మిల్క్ బూతులు, కిరాణ షాపుల్లోనే ఎక్కువ....**

కుబ్దుల్లాపూర్‌లో ఎక్కువగా మిల్క్‌బూత్‌లు, కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారని పలువురు స్థానికులు తెలుపుతున్నారు. గుడి,బడి అనే తేడాలేకుండా బ్లాక్ అడ్డాలను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకంగా సిట్టింగ్‌లను సైతం ఏర్పాటుచేకస్తున్నారని తెలుపుతున్నారు. అంతేకాకుండా భగత్‌సింగ్‌నగర్, అంబేద్కర్‌నగర్, గిరినగర్, సుభాష్‌నగర్, షాపూర్‌నగర్, చంద్రగిరినగర్, సూరారం కాలనీలలో వీధికో బ్లాక్ అడ్డాలను ఏర్పాటు చేసి అక్రమంగా మద్యంను విక్రయిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయా కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించిన వార్డెన్‌కు షోకాజ్ నోటీస్

### -జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** వసతిగృహ విద్యార్థినులతో వెట్టిచాకిరి చేయించిన వార్డెన్‌కు జిల్లా కలెక్టర్ నిఖిల సోమవారం షోకాస్ నోటీసు జారీ చేశారు. తాండూరు గిరిజన బాలికల వసతిగృహంలో విద్యార్థినులతో వెట్టిచాకిరి చేయిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కోటాజితో విచారణ జరిపించారు. ఈ విచారణలో వాస్తవం తేలడంతో సంబంధిత హాస్టల్ వార్డెన్ విశ్వకుమారి కి షోకాస్ నోటీస్ జారీ చేసి, ఇద్దరు తాత్కాలిక ఉద్యోగుల ు సైతం విధుల నుంచి తొలగించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధునికి నివాళులు



శామీర్‌పేటలో స్వాతంత్ర్య సమరయోధునికి నివాళులు అర్పించిన నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 19, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య సమరయోధులు అశ్ఫాఖ్ ఉల్లాఖాన్ 95వ వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సోమవారం శామీర్‌పేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొంటూ భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. యువత ఆశ్ఫాఖ్ ఉల్లాఖాన్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్‌ఖాన్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకటరెడ్డి, కెసిఆర్ సేవాదళం జిల్లా కార్యదర్శి పి.నర్సింహ్మారెడ్డి, వార్డుసభ్యులు దూడల శ్రీకాంత్‌గౌడ్, నవీన్‌ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు బి.శశికాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించేందుకు క్రీడా అకాడమీలు ఎంతగానో ఉపయోగపడుతాయి: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణిం చేందుకు వీలుగా క్రీడా మైదానాలు, క్లబ్‌లు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నా రు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో వీవీర్ క్రికెట్ బాక్స్ అకాడమీని మంగళవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. అన్నోజిగూడలో వీవీఆర్ క్రికెట్ బాక్స్ అకాడమీ ఏర్పాటుతో యువత నెట్ ప్రాక్టీస్ చేసుకోవడానికి ఈ అకాడమీ ఎంత గానో ఉపయోగపడుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్. శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, నర్రీ కాశయ్య, ఆకిటి బాల్ రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అకాడమీ వ్యవస్థాపకులు వినయ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో అజరామరుడు జాన్‌విల్సన్

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో అజరామ రుడు జాన్‌విల్సన్ అని సిద్దిపేట అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్ అన్నారు. సోమవారం జాన్‌విల్సన్ 31వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన జాన్‌విల్సన్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991 డిసెంబర్ 19న నక్సల్స్ అమర్చిన మందుపాతరలో జాన్‌విల్సన్‌తో పాటు సిఐ యాదగిరి మరో 11 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. జాన్‌విల్సన్ హుస్నా బాద్ ఎస్ఐగా పని చేసిన కొద్దిరోజుల్లోనే ఈ ప్రాంత ప్రజలకు సురపరిచితు డయ్యారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి 2009లో పోలీస్ స్టేషన్ ఎదుట విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**మర్కుక్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఊడెం కృష్ణారెడ్డిని వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, దామరకుంట సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్యలు సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు మాట్లాడుతూ మండల పరిధిలో వ్యవ సాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గుండ రంగారెడ్డిలతో పనిచేయించుకుంటామని తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటం : మధుసూదన్‌రెడ్డి



సిపిఎం పార్టీలో చేరికల దృశ్యం

**యాచారం, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల ంలోని మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యేలు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా వందలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. అప్పట్లో సాధించినటువంటి భూములకు ధరణి వచ్చిన తరువాత ప్రభుత్వం అసైన్‌మెంట్ భూములకు నేటికీ ధరణి పాస్‌బుక్‌లు రాకపోవడం దుర్మార్గమని, భవిష్యత్‌లో ఎర్రజెండా నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేసి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. చంద్రం, ఎడ్ల లక్ష్మయ్య, లాలు, మల్లయ్య, గాంస్య, నర్సింహా, సిలిమ, సుగుణ, రాము, కృష్ణ, దశరథ, గంస్య, సక్రు, సామ, భాస్కర్, బిచ్చ, ఖాలు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, నర్సింహా, చందునాయక్, కేతావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగులకు ఆదరణ: కౌన్సిలర్



అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు బహుమతులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం అన్ని విధాలుగా దివ్యాంగులకు గుర్తింపునిచ్చి ఆదరిస్తున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో ఇటీవల నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సోమవారం కౌన్సిలర్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దివ్యాంగులను ఆదరించాలని అన్నారు. వారిపట్ల చిన్నచూపు తగదని అన్నారు. ప్రభుత్వం వారికి రిజర్వేషన్ల ప్రకారం అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రంగు పొశెట్టి, ఆకుల లింగమల్లు, మైసయ్య, మీసాల లక్ష్మి, బాలనర్సయ్య, స్వాతి, కొమరెల్లి కుమార్, కవిత, జాను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబర్ 19,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శరత్, ప్రధానోపాధ్యాయులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామంలో ఇటీవల మరణించిన నలుగురి కుటుంబ సభ్యులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అందజేసిన 20 వేల రూపాయలను ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తెలిపారు. ఇటీవల మృతి చెందిన బి. నగేశ్, యాట రేణుక, గౌరమ్మ, బాలబ్రహ్మం కుటుంబ సభ్యులకు నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, నాయకులు బొడ్డు నాగార్జున, వార్డు సభ్యులు దయ్యాల ఆంజనేయులు తదితరులున్నారు.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that **Sri. A.Sudhakar S/o. Sri. A. Narasimha,** aged about 42 years, Occ: Railway Employee, R/o. H.No.C-263, Railway Quarters, Moula Ali, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. A. Sudhakar** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of the House bearing No. 6-140/a on Plot Bearing No. 140 Part (South Side Portion), in Survey No. 337, admeasuring an extent of 100 Sq.yds., or 83.60Sq.mts., Situated at Athwelly Village and Grampanchayath, Medchal Mandal, the then Ranga Reddy District, present Medchal-Malkajgiri District, Telangana State and bounded by NORTH : Plot No.140 Part, SOUTH : 40' Wide Road, EAST : Plot No. 135, WEST : 20' Wide Road.

**Sd/- (P.Srinivasa Rao)**
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. **Cell:9346666438.**

**Before The Hon'ble Judge Prl District Judge CUM (XVI A.D.J.) Family Court, Malkajgiri**
**F.C.O.P. No. 483/2020**

Between:
Smt. E.N.Madhuri ...Petitioner
And
N.Girish ...Respondent

To,
Sri. N.Girish, S/o. N.R.K.Prasad, R/o. H.No. 6-71, Molila Thanda, Shankarpalli (M), The then R.R.District.

Take notice that the petitioner filed petition for Divorce against you which is pending before the above Hon'ble Court, posted to 12-01-2023 for your appearance. You are asked to attend physically on 12-01-2023 at 10.30. A.M. before the Hon'ble Judge, (A.D.J.), Malkajgiri either personally or by a counsel or otherwise the Hon'ble Judge may be pleased to proceed for further proceedings, hence intimated.

**(By order of the Hon'ble Court)**
Sd/- **Ambadipudi Rama Murthy**
Advocate for Petition
Ram Nagar,
Hyderabad-500 020.
**Cell : 94405 64808.**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. K. SHIVAKUMAR S/o Sri. K. VEERAPPA,** aged about 59 years, Occ: Pvt Employee, R/o. Palamakul Village, Shamshabad Mandal, R.R. District, Telangana State, has approached the Alwal Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. K. SHIVAKUMAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.5-52-1 (PTIN No.321048300526), admeasuring 109.5 Sq.yds., or equivalent to 91.5 Sq.mts., Situated at Palamakul Village, Shamshabad Mandal, Ranga Reddy District, Under Gramapanchayath Palamakul, Telangana State and Bounded by: NORTH: Andhoni Well, SOUTH: Road, EAST: House of Ramachary & Road, WEST: House of Puran Agarwal & Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. DUSARI RAVINDER GOUD S/o Sri. BALARAJ GOUD,** aged about 34 years, Occ: Business, R/o. H.No.123, Nomula Village, Manchal Mandal, Ranga Reddy District, Telangana State., has approached the Alwal Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. DUSARI RAVINDER GOUD** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and parcel of House Bearing No.1-14, admeasuring 148 Sq.yds., or equivalent to 123.74 Sq.mts., having its plinth area 240 Sft., of Country Tile, Situated at Nomula Village, Manchal Mandal, Ranga Reddy District, Under Nomula Gramapanchayath, Registration under S.R.O. Ibrahimpatan, Telangana State and Bounded by: NORTH: Ibrahimpatnam to Manchal Road, SOUTH: House of Ch. Yadagiri, EAST: House of Dusari Jangaiah, WEST: 4 Feet Lane.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

